డైల్యూటెడ్ ప్యూర్ సెల్ అసిడ్ 1300స్పె. గ్రావిటి. రైలు ఛార్జిచేరి రూ.14/12. బుట్టక్రింద కనుపరచబడిన నోట దొరకును.
విశాఖం అండ్ కంపెని,
56 రామస్వామిపిళ్ళ, మన్నడి, మద్రాసు.

—:జాతక ఫలములు:—

జనన తేది, జనన కాల ఘటియలు, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని, 1 సం॥వరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును. ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (పయా) తణుకు. తూర్పుగోదావరిజిల్లా.

టి. సి. యస్. గోల్డ్ మెటల్ సినిలోలకులు



జత 1కి రు. 3/- 12 జతలవరకు వి. పి. క్యాష్ 10 అ. టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని, 280, వాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మదరాసు.
ఏజంట్లు:— శ్రీ కె. యస్. తిమ్మప్పశెట్టిగారు, గోపుశారి బిల్డింగ్సు, కెఎస్‌ఆర్

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు
"నివలైక్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు యంతనెరసిన సరే, అమాంతంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇ 10 నం॥రములకు పైగా ఉపయోగించే వాడలకి సిఫారుచేయబడినది. రంగువేయడం మాని వెయ్యండి. నేటినుంచే నివలైక్ వాడడం ప్రారంభించండి. వెల సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాల కంటే పోస్టేజి ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు
స్టాకిస్టులు:— సి. జే. నేత్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి

గొప్ప తరగతి గడియారాలు
తక్కువ ధరలకు

గడియారాల దిగుమతి పూర్తిగా నిలిచిపోయినా—మేము చవకధరలకే అమ్ముచున్నాము. అచ్చతెలైన కాలం పూను. 5 సం॥లు గ్యారంటీ క్రోమియం కేసు రిస్టువాచి రూ. 16-8-0. గోల్డెన్ రూ. 18-8-0. లేడీస్‌సైజు రూ. 20/-రోల్డ్ గోల్డు రూ. 25/- కిట్టాంగ్యులర్ రూ. 30/- శ్రేష్ఠసైజుది. 4 జాయింట్సు గలది రూ. 35/- రోల్డు గోల్డు 10 సం॥ గ్యారంటీ రూ. 38/- పోస్టేజి అ. 10/- ఏకంటికి ఆర్డరుయిచ్చినా పోస్టేజి ఉచితము.
H. DAVID & Co., (A. P.)
Post Box No. 11424, Calcutta.

క్రొత్త జీవితము
అతిమూత్ర వ్యాధుల
నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయాబెలిన్ 20 వశతాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేసిఫార్సుచేయబడినది. తారతమ్య గరిమను (Specific Gravity) సమపరచి. ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అబ్బా అండ్ కో యెస్‌ప్లనేడ్, మద్రాసు.
అనేక విమర్శనములుగల ఉచిత క్యాటలాగునకు డయాబెలినుకు, పోస్టుబాక్సు నం. 55, డిల్లీకి వ్రాసుకొనుడు.



ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

తిరుపతి

సెప్టెంబరు 25:—తిరుపతి పట్టణము నుండి వలువడు "రాయలసీమ" అను వారపత్రికయొక్క 9 వ వార్షికోత్సవము ఈ దినము శ్రీ సి. ఇ. రామస్వామిగారి అధ్యక్షతక్రింద జరిగెను. అప్పుడు ఆ పత్రికను ప్రశంసించుతూ అందరు మాట్లాడిరి.

రాజమహేంద్రవరము

సెప్టెంబరు 28:—హితకారిణి సమాజము యొక్క సాంవత్సర సభ 26 వ తేది సాయంకాలము, వీరేశలింగ ఉన్నత పాఠశాలలో, శ్రీ జయంతి సంగన్నగారి అధ్యక్షతక్రింద జరిగెను. సాంవత్సరనివేదిక ఆడిటు రిపోర్టు సభవారిచే ఆమోదింపబడెను. శ్రీ కుటుంబరావు పాటి రామశాస్త్రిగారిని మేనేజింగ కమిటీ సభ్యునిగా ఏకగ్రీవముగా యెన్నుకొనిరి.

మదనపల్లి

సెప్టెంబరు 27:— గవర్నరువారి యుద్ధనిధికిగాను, మదనపల్లి కేవలల్ విక్టరీ క్లబ్బువారు శ్రీయుత వై. రామయోగిగారిచే రచింపబడిన 'భారతయుద్ధము' అను నాటకమును బోర్డు హైస్కూలు భవనము నెదుట ప్రదర్శించి దాదాపు 500 రూపాయలు వసూలైనవని తెలియుచున్నది.

బెజవాడ

సెప్టెంబరు 29:— బెజవాడ వాస్తవ్యులు శ్రీ మనికొండ వేంకట నరసింహ శ్రేష్ఠిగారి 'సౌందర్య భవనము' లో "హరికథా కంఠీరవ బ్రహ్మశ్రీ గన్నాభక్తుల వీరేశలింగ దాసగారిచే 'బ్రహ్మంగారిచరిత్ర' అను 'కాలజ్ఞానము' 11 దినములు హరికథగా చెప్పబడెను.

శ్రీ శ్రేష్ఠిగారు దాసుగారికి రు 216 లు బహూకరించినారు. పౌరజనులును దాసుగారికి బహూకృతు లొనరించినారు.

ప్యాపలి

సెప్టెంబరు 28:— ఈ నెల 26 వ తేదీ సాయంకాలము పంచాయతీ బోర్డు ఆధ్వర్యమున నడుపబడు గ్రంథాలయము యొక్క ప్రారంభోత్సవము పంచాయతీ బోర్డు భవనమందు జరుపబడెను. స్థానిక డిప్యూటీ తహశీల్‌దారగు శ్రీ జి. సి. బాలన్నగారి అధ్యక్షతన వహించి గ్రంథాలయమును పురజనులకు బహిరంగ పరచిరి. ఈ సందర్భమున పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగారు సభకు వచ్చిన వారికి అల్పాహారము సంతోషింపజేసిరి.

గోవాడ

సెప్టెంబరు 29:— నిన్న గోవాడ గ్రామీయ యువజనసంఘ సాధారణ సమావేశము రామినేని విశ్వనాథము గారి యధ్యక్షతన జరిగినది. ఈ క్రిందివారు కార్యనిర్వాహకవర్గముగా యెన్నుకొనబడిరి. అధ్యక్షులు:-పావులూరి వెంకటసుబ్బయ్యగారు, ఉపాధ్యక్షులు:-కొత్రగడ్డ మల్లికార్జునరావుగారు, కార్యదర్శి:-తుమ్మల యింద్రయ్యగారు, సహాయకార్యదర్శి: పావులూరి సీతారామయ్యగారు.

తుని

సెప్టెంబరు 28:— ఈ నెల 26 వ తేదీ శనివారంనాడు సాయంత్రం శ్రీ రాజావారి హైస్కూలు భవనములో ప్రజారక్షణదినము సంబంధించిన ఉత్సవములు డిప్యూటీ తహశీల్‌దారువారి యాజమాన్యమున జరుపబడినవి దేవాలయములలోనూ, మసీదులలోనూ, చర్చిలోనూ ప్రార్థనలు జరుపబడినవి. ఆ సాయంత్రంసభకు శ్రీరాజా వత్సవాయ కృష్ణంరాజు బహద్దరువారు అధ్యక్షతనొసగిరి. అల్పాహారవిందుతో సభనుగిసెను.

నంద్యాలలో ధాన్యం కొరత

బీదలడిపోలో విక్రయం ఆపుదల

(మా విలేఖరులవద్దనుండి)

నంద్యాల, సెప్టెంబరు 28:— గత మూడురోజులనుండియూ పూర్ మెన్స్ డిపోయందేగాక, మునిసిపల్ ఆఫీసునందు గూడా రోజూ 5 బస్తాల జొన్నలను మనిషి 1 కి 0-4-0 జొన్నల ప్రకారము విక్రయించుట కేర్పరచి, మునిసిపల్ కమీషనరుగారి స్వకీయపర్యవేక్షణమున అమ్మబడుచుండెను. నేటివుదయమున మునిసిపల్ ఆఫీసునందు ప్రజాసమూహము ఎక్కువగా జేరి ధాన్యమువైపు ఎదురుజూచుచుండిరి అంతి మునిసిపల్ కమీషనరయగు శ్రీ డి. బి. వెంకట్రావుగారు, 5 బస్తాలధాన్యము అచట అమ్ముచో ఆ సమూహమునకు సాలా తిక్కువపడుననియు, అందుచే ఆ సమూహమును సన్నద్ధబాటుజేయుట సాధ్యము కాదనియు, కనీసము 10 బస్తాలనైన అమ్ముచో ప్రజలకు కొంతవరకు శాంతింపజేయ వీలుననియు పూర్ మెన్స్ డిపో అధ్యక్షులు గారికి సూచించిరి. ఆ సూచన అంగీకరింపబడలేదనియు, ఆ 5 బస్తాల ధాన్యమును అమ్మించుటవలన అట్టి ప్రజాసమూహమంగ అమ్మించుటకు సాధ్యముగాదని, ఆ బస్తాలను పూర్ మెన్స్ డిపోకు వాపసు దీసుకొని పోవలెనని అధికారులకు తెలియజేయబడినది. కమీషనర్వతి ప్రాజెక్టు ప్రారంభించు విషయమై కలెక్టరుగారు అధికారులతో నర్పించినట్లు కూడ తెలియుచున్నది. గ్రామపల్లి, మోటారు చింతలపల్లె చెరువులు నిర్మింపబడుచున్నవి. ప్రభుత్వమువారు క్షామ నివారణ ప్రయత్నములకు తోడుగా అధికార కమిటీలు కూలీలకు పాతవి త్రోతి వస్త్రములను సేకరించి పంచిపెట్టుచున్నారు.

ఆహారధాన్యములు పంచుటకు జిల్లాలోని పట్టణము లన్నిటిలోను రేషనింగు పద్ధతి ఏర్పరచిరి. చక్కగానే జరుగుచున్నది.

అనంతపురంజిల్లాకు ఫ్యామిన్‌కలెక్టర.

అనంతపురం, సెప్టెంబరు 30:— అనంతపురం బళ్లారిజిల్లాలలో క్షామము పరిస్థితుల్లో జిల్లాకలెక్టరులకు పని అధికమై నిర్వహించుట కష్టముగా నున్నందున క్షామయమును పనులను చూచుకొనుటకై రెండు జిల్లాలకు చెరి యొక కలెక్టరు నంతున ప్రత్యేకముగా నియమించబడినట్లును అనంతపురంజిల్లాకు శ్రీ అరుణాచలంగారిని నియమించరనియు వారి హెడ్ క్వార్టర్సు ధర్మవరంలో నుండునని యు తెలిసినది.

నిడదవోలు పంచాయతీబోర్డు ఎన్నికలు

సెప్టెంబరు 28:—నిడదవోలు పంచాయతీబోర్డు ఎన్నికలు నిన్నటిరోజున జరిగెను. 6 సీట్లు పోటీలేకుండ ఎన్నుకొనబడెను. 8 సీట్లకు మాత్రము పోటీ జరిగెను. నేటి ఉదయం పంచాయతీబోర్డు ఆఫీసులో జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ వి. రాధాకృష్ణయ్యనాయుడుగారు వోట్లు లెక్కించగా ఈ దిగువవారు ఎక్కువవోట్లు మెజారిటీతో ఎన్నుకొనబడిరి.

1. హాఫీజుద్దీను సాహెబుగారు 2 ఫకీర్ మహమ్మదు సాహెబుగారు 3. కొల్లేపర పరన్నగారు 4. కందుకూరి సుబ్బారావుగారు 5. జీడిగుంట రామకృష్ణ పరమహంగారు 6. ఉనికిలి రామయ్యగారు 7. డా॥ కొమ్మన్నకంటి వెంకటనరసింహంగారు.

ఈ దిగువవారు పోటీలేకుండ ఎన్నుకొనబడిరి. (1) శ్రీ కొవ్వూరు భాస్కరరెడ్డిగారు (2) కరీమ్‌సాహెబుగారు (3) గఫూర్ సాహెబుగారు (4) నిడదవోలు దక్షిణామూర్తిగారు (5) డా॥ ముసునూరి రామకృష్ణయ్యగార్లు.

గుంటూరుతాలూకా జాతీయ యువజన మహాసభ

నిడుబ్రోలు, సెప్టెంబరు 28:— గుంటూరు తాలూకా జాతీయ యువజన మహాసభ 25, 26 తేదీలలో శ్రీ యిండ్లగుంటి శివమూర్తి బి. ఏ. గారి అధ్యక్షతక్రింద తాడికొండలో జరిగెను.

శ్రీయుత పున్నవ లక్ష్మీనారాయణగారు సభను ప్రారంభించిరి. శ్రీ భూపతి కోటీశ్వరరావు చిలుకల వెంకటేశ్వర్ల సుందరరావుగార్లు జాతీయ యువజనసంఘమును ఎందుకు స్థాపించవలసినది వివరముగా చెప్పిరి.

తాడేపల్లిగూడెంలో ధాన్యం కొనుగోలు

తాడేపల్లిగూడెం సెప్టెంబరు 28:— తాడేపల్లిగూడెం గ్రామీణ పర్చేజింగు ఆఫీసరు మి॥ శ్రీ ఐ. వి. శేషగిరిరావు నాయుడుగారు ఆంధ్రప్రాంతముల ప్రజల ఉపయోగము నిమిత్తము గడచినవారములో విశాఖపట్టణము 3,013 బళ్లారి 734, చెన్నపట్టణము 532, అనంతపురం 140 మద్రాసు రైల్వే కంపనివారికి 219, టన్నుల బియ్యమును రవాణా చేయించిరి.

అనంతపురం జిల్లా క్షామ పరిస్థితులు

లక్షముప్పదియైదువేలమంది కేంద్రంలో పనిచేయుచున్నారు

(మా విలేఖరులవద్దనుండి)

అనంతపురం, సెప్టెంబరు 28:— అనంతపురం జిల్లాలో క్షామము వారవారానికి హెచ్చుచున్నట్లు గడచిన వారాంతపు సంఖ్యలవల్ల విదితమగుచున్నది. డిపెండెంట్సుతో కూడా కలసి ఈ వారములో ఒకలక్ష ముప్పదియైదు వేలమంది క్షామ నివారణ కేంద్రములలో పనిచేయుచున్నారు. మరూరువద్ద ఒక క్రొత్తకేంద్రము ప్రారంభింపబడినది.

కొన్ని ప్రాంతాలలో ప్రజలు కూలి నారకకను గింజలు దొరకకను ఆకులలమల ఉడికించుకొని తినుచున్నట్లు అధికారులనే తెలియుచున్నది. అట్టి ప్రాంతములకు ఆహారధాన్యము అబ్బునట్లు చేయబడునని తెలిసినది.

ఈ కాటక పరిస్థితులలో కేవలము రాళ్లు పెట్టి రోడ్లు మరమ్మతు చేయుటతోనే ప్రజలు వెంకట చెరువులకు నీటి సప్లయి కాలువలు, రిపేరులు చిన్న చిన్న నీటి పాజెక్టులు నిర్మించుట మొదలగు కార్యములు ప్రారంభించుచో కులభముగా పనియగుటే గాక శాశ్వతమగు ఉపయోగములు కలుగునని అధికారులకు తెలియజేయబడినది. కమీషనర్వతి ప్రాజెక్టు ప్రారంభించు విషయమై కలెక్టరుగారు అధికారులతో నర్పించినట్లు కూడ తెలియుచున్నది.

గుంజులపల్లి, మోటారు చింతలపల్లె చెరువులు నిర్మింపబడుచున్నవి. ప్రభుత్వమువారు క్షామ నివారణ ప్రయత్నములకు తోడుగా అధికార కమిటీలు కూలీలకు పాతవి త్రోతి వస్త్రములను సేకరించి పంచిపెట్టుచున్నారు.

ఆహారధాన్యములు పంచుటకు జిల్లాలోని పట్టణము లన్నిటిలోను రేషనింగు పద్ధతి ఏర్పరచిరి. చక్కగానే జరుగుచున్నది.

అనంతపురంజిల్లాకు ఫ్యామిన్‌కలెక్టర.

అనంతపురం, సెప్టెంబరు 30:— అనంతపురం బళ్లారిజిల్లాలలో క్షామము పరిస్థితుల్లో జిల్లాకలెక్టరులకు పని అధికమై నిర్వహించుట కష్టముగా నున్నందున క్షామయమును పనులను చూచుకొనుటకై రెండు జిల్లాలకు చెరి యొక కలెక్టరు నంతున ప్రత్యేకముగా నియమించబడినట్లును అనంతపురంజిల్లాకు శ్రీ అరుణాచలంగారిని నియమించరనియు వారి హెడ్ క్వార్టర్సు ధర్మవరంలో నుండునని యు తెలిసినది.

పక్షవాతమునకు అమోఘమయిన
1. క్షీరబల (101 సార్లు ఆవర్తితము)
2. ఆయువరము
వాడిచూడుడు. తృప్తి పెందుడు.
ఆయుర్వేదాచార్య ఎఫ్. చూడదమీపతి, ఎ. ఎం. ఎ. సి, కవిసర్దింగు ఫిజిషియన్.
మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107 బ్రాడ్వే, మదరాసు

స్త్రీలు పురుషులను ఎట్లు వశ పర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అనుదినము రెండుపింట్ల పైత్యరసము స్రవించునిచో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చ పడును. మొటిమలు లేచును. కాంతివిహీనమైన కళ్లు. శ్వాస వాసనవేయును, రుచి తప్పును, అపానవాయువు ఉద్భవించును, తలతిరుగుడు, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుట కసహ్యముగాను, దుర్వాసన చేయును. దీర్ఘాలోచనతత్పరులగుదురు. ప్రతివారు మీ వద్దనుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు పనిచేయవు. యేలన అవి ప్రేగులకొసలను మాత్రము కదల్చును. అది మీలో కుళ్లిన తల్మశమును పోగొట్టదు.

పైత్యరసముయొక్క ప్రవాహమే యీ క్రుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ పైత్యరసమును ఎక్కువగా స్రవింపజేయు హానిరహితమైన మూలికల ఔషధమే కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో రసభస్మము లేదు. హానిరహితమయిన మూలికలసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి సంపాదించుకొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును, నేటినుంచి ఆ విధానము ననుసరించి సేవించుడు. CARTER 40 M

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, అక్టోబరు 2:—
(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం పెషిడ్‌పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	80-8-0	83-8-0
,, బజారుధర ,,	84-8-0	85-8-0

వేరుసెనగనూనె(ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం స్టాకులేదు
ఎక్స్‌పెల్లర్ 173-0-0
టెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి 16-12-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు వర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం 210-0-0

పత్తి

కొన్నూరు 42-15-8 46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 2:— 1-0 గం.

పవరను 1-కి	(బోరు ధర)	54 4-
పవరను 1-కి	(చిల్లర ధర)	54-8-0
పిట్లా బంగారు	(తులం)	78-4-0
గోల్డు మూసా తు 1-కి		77-8-0
సీమవెండి తులము 100-కి	(రెడీ)	125-4-0
వెండి తులం 1-కి		1 4 6

రైళ్లు రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే
1943 సం॥ అక్టోబరు నెల 1-వ తేది

బండ్లపేరు	బయలుదేరు వేళ	వచ్చు వేళ
కలకత్తా మెయిలు	సా. 6 5	ఉ. 9 20
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 7 40	రా 7 35
నాల్తేరు ప్యాసింజరు	ఉ. 8 50	ఉ. 11 45
,, ప్యాసింజరు	సా. 6 25	రా. 7 15
బొంబాయి మెయిలు	సా. 6 35	ఉ. 6 35
,, ఎక్స్‌ప్రెస్	ఉ. 7 25	రా 6 50
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ. 9 50
బెంగ్లూరు మెయిలు	రా. 8 20	ఉ. 6 20
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 10 45	మ. 4 55
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 0	రా. 10 0
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 5	ఉ. 5 55
అర్కోణం ప్యాసింజరు	సా. 5 30	—

యస్. ఐ. రైల్వే సెంట్రల్

నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 8 5	ఉ. 6 50
మలబారు ఎక్స్‌ప్రెస్	రా. 7 10	ఉ. 7 15
ఎగ్మూరు		
ఎగ్మూరు మలబారుఎక్స్‌ప్రెస్	రా. 8 20	ఉ. 7 45
తిరువాన్మియూరు ప్యా॥	ఉ. 8 0	సా. 7 20
మాయవరం ప్యాసింజరు	రా. 10 50	ఉ. 6 5
కార్డ్సులైను		
తిరువేంద్రపురంఎక్స్‌ప్రెస్	రా. 7 30	ఉ. 7 0
బీచి		
కుంభేశ్వరం ప్యాసింజరు	సా. 5 55	ఉ. 9 20

R.
బైటి ఊళ్లనుండి ఈ సిటీకి వచ్చినవారు
వారంరోజులకన్న
ఎక్కువ వుండవలసి వుంటే
తాత్కాలికపు రేషనుకార్డును, అసిస్టెంటు రేషనింగు ఆఫీసరుగారివద్ద తీసికొనవలెను.

ప్రకటన
ప్రస్తుత కాలపరిస్థితుల ననుసరించి బంగారము, వెండి, పాదరసము, నూదలగు సరుకుల ధరలు విపరీతముగ పెరుగుటవలన
1943 సం॥ రం అక్టోబరు 1 వ తేదీనుండి
కొన్ని ఔషధములకు ధరలు హెచ్చుచేయ బడినవి ఈ సంగతి మా కాతాదారులు గమనించ కోరుచున్నాము.
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము.
చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిసెంబరు)
అనుమతింపబడిన మూలధనం రు 3,50,00,000 | చెల్లింపబడిన మూలధనం రు 1,68,13,200
దండాచేసిన మూలధనం రు 3,36,26,400 | రిజర్వు నిధికర ఫండులు రు 1,48,32,000
ది 30-6-43 వరకు డిపాజిట్టు మొత్తం రూ. 72,27,68,300
హెడ్డాఫీసు: మహాత్మాగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.
ఇండియాలో అంతటా 180 బ్రాంచీలు, ఏజన్సీలు గలవు. మానేజింగు డైరెక్టరు హెచ్.సి. జాన్సన్, జి. ఇ. డైరెక్టర్లు:-జస్టిస్ పి. సి. సెన్, ఇ.సి.యస్. (రిటైర్డ్), హరిదాస్ మూలజీదాస్‌గారు, అర్దేశిర్ బి. దుబాష్‌గారు, దిన్‌షా డి. తోమర్‌గారు, బకిల్‌దాస్ కంజీగారు, నూర్ మొహమ్మద్ ఎం. చిలియాగారు, బాబూజీదాదాభాయి లాంగ్‌గారు. ధరంసే ముల్‌రాజ్ ఖాటూగారు, సర్ అర్దేశిర్ దలాల్, ఇ.టి., హార్తుసింగ్‌ప్రాముజీ కమిన్సరైట్‌గారు.
లండన్ ఏజంట్లు:-మెసర్సు. బారక్లేస్ బ్యాంక్ లిమిటెడ్, మెసర్సు. మిడ్‌లాండ్ బ్యాంక్ లిమిటెడ్.
న్యూయార్కు ఏజంట్లు:-ది గ్యారంటీ ట్రస్టు కంపనీ ఆఫ్ న్యూయార్కు.
అన్నివిధములగు బ్యాంకింగు వ్యాపారము చేయబడును. పరకులకువారి తెలిసికొనుడు.
దక్షిణ ఇండియాలోని బ్రాంచీలు:—అదోని, అల్లిప్పి, బెంగుళూరు, బెజవాడ, కాచిన్, కోయంబత్తూరు, డోన (ద్రోణాచలం), ఎర్నాకులం, గుంతకల్, కోయిల్‌పట్టి, కర్నూలు, మధురై, మచిలీపట్నం, మంగళూరు, పాల్లక్చి, సేలం, తిరుప్పూరు, ట్రిచూరు, కూన్తుకుడి, ఉదగమండలం, విరుధునగర్, తిరునల్వేలి, కడప.

మెజిస్టిక్ డైమండ్ వర్క్సు పెద్దబజారు, తిరుచినాపల్లి.
ధరలపట్టీ. నికరమైన ధరలు.
వి. పి. పి. ద్వారా మాత్రమే పంపబడును.

రం. 1 చక్రాపన విత్తరేకు పట్టె ఎర్రకలాల సైజు	రంగాను డైమండ్సు సైజు	మొదటి రకం	రెండవ రకం
2½ బారట్టు 1-కి రు. 1 12			
3 ,, ,, 1 14	2½ నుండి 4 వరకు 100 ... ... డ్సు.	72 0	68 0
4 ,, ,, 2 0	5 & 6 ,, ... ,,	62 0	57 0
5 ,, ,, 2 2	7 & 8 ,, ... ,,	52 0	47 0
6 ,, ,, 2 4	9 & 10 ,, ... ,,	43 0	39 0
7 & 8 ,, ,, 2 6	11 నుండి 20 వరకు ,, ... ,,	37 0	34 0
9 & 10 ,, ,, 2 8	21 నుండి 30 వరకు ,, ... ,,	34 0	31 0
11 మొదలు 12 వరకు ,, ,, 2 10	31 నుండి 60 వరకు ,, ... ,,	30 0	26 0
13 మొదలు 15 వరకు ,, ,, 2 12	3 కాకట్టు, అందుకుపైన ... ... ,,	2 8	...
సన్నము కొడి ఒకటింటికి ,, 3 0			

ఎ. బాపుసాహెబు. (ప్రొప్రయిటరు) మదరాసు నగలువర్తకులు.

ఉత్తమమైన ఔషధ సలహా ఉచితము
సాహిత్యోపాధ్యాయ కవిరాజ శ్రీ రాజాని కాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, బెంగాలులో సుప్రసిద్ధ గవర్నమెంటు రిజిస్టర్డు ఆయుర్వేద వైద్యులు (రిజిస్టేషన్ నెం. 6001, కలకత్తా) దినము తెలిపిన స్థలమునందు ఆయా తేదీలలో మకాము చేయుదురు.
ఉ॥గం. 8 నుంచి 11-30 వరకు

4-10-43 5-10-43	గుంటూరు	కోట లక్ష్మీకాంతరావు, సా॥ గం 4 నుండి 7 వరకు సాధన ఏజెంటు, పట్నంబజారు.	,, ,,
7-10-43 8-10-43	ఏలూరు	శ్రీకుసుమహారనాథ్ మెడికల్‌హాల్	,, ,,
9-10-43	తాడేపల్లిగూడెం	రత్నా మెడికల్‌హాల్	,, ,,
11-10-43	తణుకు	మెసర్సు జాలీ అండ్ కో.	,, ,,
13-10-43	పాలకొల్లు	మెసర్సు వి.ఎస్. స్వామి & సన్సు.	,, ,,
14-10-43 16-10-43	నర్సాపురం	మెసర్సు రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు.	,, ,,
17,18-10-43 20-10-43	కాకినాడ	మెసర్సు హెల్త్ అండ్ కో, కాలేజ్ స్ట్రీట్.	,, ,,
21-10-43	రామచంద్రపురం	మెసర్సు లక్ష్మీ మెడికల్ స్టోర్సు.	,, ,,
22-10-43 23-10-43	రాజమండ్రి	మెసర్సు డ్రగ్ హౌస్.	,, ,,

మీ వ్యాధి యెంత దీర్ఘకాలముదైనా, ముదిరిపోయినా పరవాలేదు. ఈ వైద్యుని సలహా తీసికొని సాదన ఔషధాలయవారి శ్రేష్ఠమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములనువాడినచో, మీకు తప్పక గుణము కలిగి మీరు కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సంపాదించుకొనగలరు.

ఔషధాలయపు అధ్యక్షులు:
డాక్టరు జోగీశ్ చంద్రఘోష్ ఎం. ఏ., ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్.సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) యిదివరలో భగల్‌పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

సాధనఔషధాలయ-ఢక్కా.
బ్రాంచీలు, ఏజన్సీలు యిండియాలో అంతటనూ, విదేశాలలోను కలవు.
ఆంధ్ర, దక్షిణమండలాలు, నైజాం రాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:—
శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు
తెనాలి (గుంటూరు జిల్లా)

ఆరోగ్యముగా నుండుటకు కావలసిన మనుట

తుమించండి— అంతశ్శుచి అన్నింటికన్నా ముఖ్యమైనది!



లాంగపటమునకును, ఆరోగ్యమునకును

ANDREWS LIVER SALT

ఆండ్రూస్ లివర్ సాల్టు

వైద్యోపదేశం

131

యుద్ధపరిస్థితులవలన ఆండ్రూస్ లివర్ సాల్టు ప్రస్తుతం దొరకకపోవడం శోచనీయమైన విషయం. అదేవిధమైన పరిస్థితులు తక్కువస్థాయిలో ఇంకనీ అది దొరుకుతుంది.

కర్పూరారిష్ట

అటువ్యాధుల రోజులలో, కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన, ఔషధం. టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకముతప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC, CHEMISTS, DRUGGISTS & PHYSICIANS.
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.

పండిత నోరిరామశాస్త్రులవారి ఆయుర్వేద నిలయములో

అన్నిఆయుర్వేదౌషధములు దొరకును. అన్నివ్యాధులకు చికిత్సచేయబడును. బెజవాడ.

ALL KINDS OF GENUINE AND RELIABLE MEDICAL PRODUCTS.

STANDARDISED UNDER MOST HYGIENIC CONDITIONS AND THOROUGHLY RELIABLE.

Medicinal Ampoules, Biological Extracts, Colloid Products, Malt Compounds, Vitamin Preparations, Medicinal Specialities, ETC: ETC;

THE EASTERN DRUG CO.,
Manufacturing Chemists,
MASULIPATAM (S. India).

సరస్వతీ పాకెట్ డిక్షనరి

బజారులో నున్న ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిగుల ఉపయోగకరము. పాకెట్ సైజు. స్లేటు కాగితాలు. 665 పేజీలు గిల్టుకాలికో. వెల రు 1-8-0.

వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసేది.

వెలవని గ్యారంటీరంగునూలు

యే నెంబరుకైనా మాకు వ్రాయుడు

ఏ. ఆర్. పి. సారథి,

రామనాడ్ రోడు - - - మధుర.

కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మమ్మగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటమ్మా అది.

లక్ష్మమ్మ —కొడుకులు! మొన్న మా యింట్లోనున్న చెడ్డచల్లం వెళ్లిపోయినదా! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారిదగ్గర కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. ఆంధ్రేశ్వరా!

సరస్వతి.—ఆ అక్కడు నాకుకూడ చెప్పుకూ అప్పించుకుంటాను.

లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

బందరు ఆంధ్రజాతీయ కళాశాల

కమిటివారి ప్రణాళిక

బందరు, సెప్టెంబరు 27:—

బందరులోని ఆంధ్రజాతీయ కళాశాల మేనేజింగు కమిటీవారు నిన్న సాయంకాలము శ్రీ మునుగూరు వీరభద్రయ్యపంతులుగారి అధ్యక్షతన సమావేశమై, యిటీవల మూసివేయాల్సివచ్చిన కళాశాలను పునరుద్ధరణ చేయుటను గూర్చి తీవ్రచర్చ జరిపి యీ క్రిందివి తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించిరి.

(1) జాతీయకళాశాలలో యింతవరకు తయారుచేయుచున్న కాగితము అమ్ముచేయుటకే పనికివచ్చి వ్రాతికు తగినదిగా లేనందున వ్రాతకు తగినకాగితమును తయారుచేయుటకు కావలసిన ఖర్చులు మంజూరు చేసిరి.

(2) నవీనపద్ధతులమీద వడ్రంగము, చిత్రలేఖనం, స్వదేశరంగులు తయారుచేయుట జ్యోతిషవిద్య నేర్పుటకు తీర్మానింపబడెను. జ్యోతిషవిద్యకు సంస్కృతము మూలాధారము గావున అవుసరమున్నయెడల సంస్కృతముగూడా నేర్పబడును. ఈ విద్యలు నేర్పుటకు విద్యార్థులు జేతములనీయక నక్కరలేదు.

(3) యింతవరకు తివాచీపరిశ్రమలో అనేకవిధములను తివాచీలు తయారుచేయుచున్నారేగాని, ఈ పరిశ్రమను విద్యార్థులకు నేర్పుటలేదు. ఈ పరిశ్రమనుగూడా విద్యార్థులకు యికనుండి నేర్పరలెనని తీర్మానింపబడెను.

గుంటూరుమండల అర్చక మహాజనసభ

తెనాలి, సెప్టెంబరు 28:—

తెనాలిలో నిన్నటిరోజున గుంటూరు మండల అర్చకమహాజనసభ విద్వాన్ నాగలింగం వెంకటేశ్వరశాస్త్రిగారి అధ్యక్షతన జరిగి ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు: విద్వాన్ నాగలింగం వెంకటేశ్వరశాస్త్రి. ఉపాధ్యక్షులు వరాకిరణము గారాచార్యులు, కొరంచెడు కుమారస్వామి. ప్రధాన కార్యదర్శి డి. హెచ్. వి. రంగాచార్యులు సహాయ కార్యదర్శి తమిరిన పానకాలాచార్యులు కోశాధికారి పెనుమూడి హనుమంతరావుగార్లు సభ్యులు 16 గురు ఎన్నుకోబడిరి. పై సంఘము రిజిష్టరు గావించుటకును తగిన సలహాల నొసంగుటకు (లీగల్ ఎడ్వయిజరుగా) శ్రీ ఎల్లేపెద్ది సాంబశివశాస్త్రి ఎం. ఎ. బి. యల్. గారిని ఎన్నుకొనుచు తీర్మానములను గావించిరి.

ప్రథమ జాతీయ విద్యార్థి (కృష్ణాజిల్లా) మహాసభ

పామర్రు, అక్టోబరు 1:—

ఈ నెల 28, 24 వ తేదీలలో పామర్రులో ప్రథమ కృష్ణాజిల్లా జాతీయ విద్యార్థి మహాసభ జరుపబడును. ప్రతి విద్యాలయము నుండి ప్రతినిధిలు రావచ్చును అని పామర్రు జా॥ వి॥ సంఘ కార్యదర్శిగారు తెలుపుచున్నారు.

క్షామ కేంద్రాలలో కూలీలకు గుడ్డలు

కర్నూలుజిల్లా క్షామనివారణ సంఘంవారి ఏర్పాటులు

(మా విలేఖరులవద్దనుండి)

నంద్యాల, సెప్టెంబరు 26:—

కర్నూలుజిల్లా ఆంధ్రమహాసభ క్షామనివారణసంఘ అధ్యక్షులను శ్రీయుత రాజా పెద్దసుబ్బాయుడుగారును, కార్యదర్శియగు శ్రీయుత తొమ్మండ్రు లక్ష్మీనరసయ్యగారును, సభ్యులను డాక్టరు కైప సుబ్రహ్మణ్యశర్మ, శ్రీయుత కోడి నరసింహంగార్లును, డాక్టరు బి. మాధవయ్య మున్నగు యితరసభ్యులు పత్తికొండ పురప్రముఖులును గురువారం, శుక్రవారంరోజులందు పత్తికొండ తాలూకాయందలి జూటూరు, బెళ్లగల్లు, దేవనకొండ క్షామ కేంద్రములను దర్శించి, దాదాపు రు 4,200 లవి. పను గుడ్డలను క్షామకేంద్రములందు పనిచేయుచుండు కూలీలకు, ఆంధ్రమహాసభపక్షమున పులితెముగా పంచిపెట్టిరి.

దేవనకొండ క్షామకేంద్రము సమీపమున కల్లు, యీతకట్లనుండి గీసి విక్రయింపబడుచున్నది. ఫ్యామిన్ కోడుప్రకారము అట్లు చేయుట ఆక్షేపణకరమైనను, దానిని అధికారులు నివారింపలేదని తెలియుచున్నది. క్షామబాధిత ప్రాంతములందు కల్లు గీసి విక్రయించుటను వెంటనే ఆపివేయించవలసినదిగా క్షామనివారణ సంఘమువారు అధికారులను కోరుచున్నారు.

డాక్టరు బి. మాధవయ్యగారు క్షామనివారణ సంఘసభ్యులకు శుక్రవారంరాత్రి పత్తికొండయందు ఒక విందొసంగి గౌరవించిరి.

'పైడి వంతెన'

అనంతపురం జిల్లాబోర్డు తీర్మానం

అనంతపురం, సెప్టెంబరు 29:—

అనంతపురంనుండి కల్యాణదుర్గమునకు వెళ్లు మార్గమధ్యమున కాలవపల్లెవద్ద పినాకినీనది అడ్డము వచ్చును. వర్షాకాలమున ప్రవాహము అకస్మాత్తుగావచ్చి రాకపోకలనిరోధించుటచే ప్రజలకు చాలఇబ్బంది కలుగును. కాబట్టి దీనిపై ఒకవంతెన నిర్మించవలెనని అనేకసంవత్సరముల ఆందోళనపై రెండుసంవత్సరములక్రితమే వంతెన నిర్మాణమునకు ప్రభుత్వము సమ్మతించెను. వంతెన నిర్మాణము ఇదివరకు కార్యరూపము దాల్చలేదు. కాని వచ్చేనెలలో ప్రారంభింపబడునని తెలిసినది. అవంతెనకు జిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ పైడి లక్ష్మయ్యగారిపేరులో 'పైడి వంతెన' అని పేరు పెట్టుటకు నిన్నటి జి॥ బో॥ సమావేశములో అంగీకరింపబడెను.

తిరుపతి దేవస్థానకమిటి పరిపాలన నివేదిక

తిరుపతి, సెప్టెంబరు 29:—

దేవస్థానకమిటి పరిపాలన నివేదికలో హిందూ రిలిజియస్ బోర్డువారికిని, తమకును, తగాదా యున్నదనియు అట్టి తగాదాలో మొకటి, వ్యవసాయమునకు నీటిపారుదల కూర్చి ఖర్చులను నిర్ణయించు విషయము అని సూచింపబడెను.

దేవస్థానపు రాబడి రూ. 23,14,270-4-0 ఖర్చు రూ. 23,30,569-14-7. ఇందు శ్రీ వేంకటేశ్వర స్వాములవారి దేవాలయము నుండి మాత్రము రూ. 6,77,509-8-7. ఆ దేవాలయము ఖర్చు రూ. 2,78,412-12-0.

హిందూపురం కోఆపరేటివు స్టోర్సు

హిందూపురము, సెప్టెంబరు 27:—

నిన్నటి బుధవారము స్థానిక కో-ఆపరేటివు భవనమున హిందూపురము కో-ఆపరేటివు స్టోరు మహాజనసభ ప్రెసిడెంటు శ్రీ చన్నరాయ శాస్త్రుల అధ్యక్షతన జరిగెను.

1943-44 సం॥కు ఈ క్రింది నూతన డైరెక్టర్లు యెన్నుకొనబడిరి:—

1. శ్రీ రావుసాహేబు రొద్దం రాజారావుగారు, 2. శ్రీ రావుసాహేబు దొంతి భీమయ్యగారు, 3. శ్రీ టి. అప్పల నరసయ్యగారు, 4. శ్రీ అశ్వత్థ నారాయణరెడ్డిగారు, 5. శ్రీ ఆర్. పి. చారణ్ణగారు, 6 జనాబ్ మనూబాలీగారు, 7. పైసాని సూర్యనారాయణయ్యగారలు.

నిన్నటి సాయంత్రము శ్రీ రావుసాహేబులు ఆర్. రాజారావుగారి గృహమున నూతనముగా ఎన్నుకొనబడిన కో-ఆపరేటివు స్టోరు డైరెక్టర్ల సమావేశము జరిగెను. అందు శ్రీ రావుసాహేబు రాజారావుగారిని అధ్యక్షులుగను, శ్రీ పైసాని సూర్యనారాయణయ్యగారిని కార్యదర్శిగను, శ్రీ టి. అప్పలనరసయ్యగారు సహాయకార్యదర్శిగను 1943-44 సం॥కు కార్యనిర్వాహక వర్గముగా మరి నలుగురిని ఎన్నుకొనిరి. ఈ స్టోరుకు ప్రతి నెలా 100 డబ్బాల కిరసనాయిలును, 50 టన్నుల బియ్యమును సరఫరా చేయవలసిందిగా అనంతపురం జిల్లా కలెక్టరుగారిని ఈ కమిటీవారు కోరుతూ తమ విజ్ఞప్తిని వారల కంపిరి.

హిందూ కాలేజి హైస్కూలు పరిస్థితులు

రికార్డు స్వాధీనంచేసుకోటానికి కమిషనరు కోర్టులో పిటిషను

(మా విలేఖరుల వద్దనుండి)

గుంటూరు, సెప్టెంబరు 30:—

హిందూకాలేజి హైస్కూలు అధ్యక్షులు ప్రిన్సిపల్ జిల్లామునసబుకోర్టులో పిటిషన్ దాఖల్ చేసి, కోర్టువారిని, మాజి హెడ్డుమాష్టరుగా నున్న శ్రీయుత గాలి నారాయణరావుగారి ఇంట్లో హైస్కూలు రికార్డు స్వాధీనపరచుకొనుటకును, హెడ్ మాష్టరుగదిలోయున్న వస్తువుల పట్టిక తయారుచేయుటకు ఉత్తరువు కోరిరి. ఆ విధముగా కోర్టువారు ఉత్తరువు చేసి శ్రీయుత నడింపల్లి సీతారామయ్యగారిని కమిషనరుగా నియమించిరి.

నిన్న మాజి హెడ్ మాష్టరు గాలి నారాయణరావు ఇంట్లో ప్రవేశించి హైస్కూలుకు సంబంధించిన రికార్డులు మాత్రము స్వాధీనము చేసుకొనిరి తరువాత వారు హైస్కూలుకు వెళ్లి హెడ్ మాష్టరు గది దగ్గర వెళ్లి, తాళము పగలగొట్టి, లోపల ప్రవేశించిరి. ఆ గదిలో రెండు "బీరువా" (అలమేరా)లో నున్న వస్తువుల పట్టికను తయారుచేసి, గదికి సీలువేసిరి. ఇంకను ఈ గది కోర్టుకమిషనరుగారి స్వాధీనములో నున్నది. (స్వ. వి)

అనంతపురం జిల్లాబోర్డు

డియర్‌నెసు అలవెన్సు మంజూరు

అనంతపురం, సెప్టెంబరు 28:—

అనంతపురం జిల్లాబోర్డు సాధారణ సమావేశము ఈదినము ఉదయం శ్రీ పైడి లక్ష్మయ్యగారి అధ్యక్షతన జరిగెను.

జిల్లాబోర్డు ఉద్యోగులకును, ఉపాధ్యాయులకును డియర్‌నెసు అలవెన్సు మంజూరు చేయుటకు ఇదివరలో అనేకమార్లు ప్రభుత్వమువారిని అప్పు అడిగియుండిరి కాని వారు అందు కంగీకరించలేదు ప్రభుత్వ సంజూరు నిరీక్షణపై తాత్కాలికముగా అలవెన్సు మంజూరు చేయుబడియుండెను. ప్రస్తుతము టోలుగేట్ల కాంట్రాక్టు గ్రాంటు నుండి 25 వేల రూపాయలు అలవెన్సు ఇచ్చుటకు ప్రభుత్వము నూహించి యుండుటచే బోర్డువారు ఆ సూచన అంగీకరించి డియర్‌నెసు అలవెన్సు ఖరారుపరిచిరి.

అనంతపురం మునిసిపల్ హైస్కూలులో విద్యార్థులసంఖ్య అపరిమితముగా నుండుటచే బోర్డు హైస్కూలు ఒకటి స్థాపింప యోచించుటకు జాయింటు కమిటీకి శ్రీ జి. రామచంద్రశర్మ, బి. నాగభూషణంగారలను సభ్యులనుగా ఎన్నుకొనిరి. అనంతపురం మునిసిపాలిటీవారు ఇదివరలోనే శ్రీ బి. రామారావుగారిని, నంజుండప్పగారిని కమిటీ మెంబర్లుగా నియమించిరి.

గుంతకల్లునుండి అనంతపురమునకు పొడిమీదుగా ఒకరోడ్డు నిర్మించుటకు ఎస్టిమేటు తయారుచేయించుటకు శ్రీ జి. నాగిరెడ్డిగారి తీర్మానము అంగీకరింపబడెను.

సహగమనమునకు తోడ్పడిన నేరము

అప్పీలు లో శిక్ష

హైద్రాబాదు (దక్కన్) సెప్టెంబరు 30:—సతీ సహగమనానికి తోడ్పడిన ఆత్మహత్యకు తోడ్పడినట్లే పరిగణించవలెనని హైద్రాబాదు హైకోర్టు న్యాయమూర్తులు వ్యా॥ హుస్సేన్ బేగ్ న్యా॥ అబూసయ్యదు గారలు ఒకసతి సహగమన కేసులో తీర్పునిచ్చారు. 19-10-41 తేదీన వరంగల్ జిల్లాలో సావిత్రిబాయి అను నామె సహగమన మొనర్చినపుడు తోడ్పడిరని 11 గురిపై అభియోగముతగా ముద్దాయిలు నేరముచేసిరనుటకు తగిన ఆధారము లేదని నిర్దోషులుగ వరంగల్ సెషన్సుజడ్జి వదలివేసెను. దానిపై హైకోర్టుకు ప్రాసిక్యూషను తరపు అప్పీలుపడగా 11 మందిని నేరస్థులుగ ఎంచి న్యాయమూర్తులు రెండేండ్లనుంచి ఆరు నెలలవరకూ వివిధవిధాల శిక్షించారు.

నంద్యాల రాజకీయఖైదీల విడుదల

నంద్యాల, సెప్టెంబరు 28:—

కర్నూలుజిల్లా విద్యార్థిసంఘ అగ్రనాయకులగు శ్రీయుత గుర్రం వెంకటరెడ్డిగారు ఆత్మీయులగు కరపత్రములను తన గృహమున గల్గియుండిరను నేరమునకు ఇండియా రక్షణ చట్టముక్రింద శిక్షవిధింపబడి, అల్లిపురం జైలునందు పూర్తిగా శిక్షననుభవించిన అనంతరం విడుదలై తమ స్వగ్రామమగు వెలుగోడుకు వచ్చిరి.

వలమారెడ్డిగారి ఇల్లు సోదా

పామర్రు, సెప్టెంబరు 30:—

మొన్నరాత్రి మూడు గంటలకు ఇద్దరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లు, నలుగురు స్పెషలు బ్రాంచి పోలీసులు పదిహేనుమంది రిజర్వు పోలీసులు సందిపాటి వలమారెడ్డిగారి ఇల్లు సోదాచేసినపిమ్మట పామర్రు పోలీసు స్టేషనుకు తీసుకొనివెళ్ళి కొంతసేపువున్న తరువాత వదలివేసిరి. (ఒ. వి.)

బర్మానూనెగనులపై బాంబులు

న్యూఢిల్లీ, అక్టోబరు 1:—

మాగ్వేకు దక్షిణముగ కొలనివైళ్లదూరమున, ఐరావతినదిపైనున్న యినాఫా నూనెగనులపై ఆర్. ఎ. ఎఫ్. బ్యూఫైటర్లు బాంబులు వేసివచ్చెనని ఇండియా కమాండు సంయుక్త యుద్ధప్రకటన తెలుపుతోంది.

ఒక పెద్దనూనెటాంకు నాశనమైంది. రెండుపెద్దవి నష్టమైనది. మూడు చిన్నటాంకులపైనుండి మంటలువచ్చినవి. మధ్యాహ్నం పాకోకు మాగ్వేలమధ్య ఐరావతినదిపైనున్న వాపలపై బాంబులుపేయగా రెండు స్టీమర్లు, ఒకనూనెవాహనమునిగిపోయినవి

ఆరకాన్ శ్రేణులలో కాంజూక్ వద్ద శత్రుశిబిరములపై మిత్రవిమానములు బాంబులువేసెను. మిత్రవిమానము ఒక్కటీ తప్పిపోలేదు.

సెప్టెంబరు మాసములో మిత్రవిమానాలు బర్మాలో 55 ఇంజనులను, 200 వాగనులకొరగాకుండ చిందివేసి మాయూ ఐరావతి వదులలోని సప్లయి నౌకలను చాలగ ముంచివేసెను.

పసిఫిక్ యుద్ధరంగంలో న్యూజిలాండు సేనలు

పసిఫిక్కు యుద్ధరంగంలోని ఒక ప్రాంతములో న్యూజిలాండు సేనలు దింపబడెను. మోటార్లు ఫిరంగులతో సహా దిగెను. చాలా రాత్రిల్లు జపానువిమానాలు బాంబులువేసెను. కానిజననష్టంగానిసొత్తునష్టంగానికల గలేదు

భారతసంస్థానాల హిందూసభ ప్రథమసమావేశం

బెంగుళూరు, సెప్టెంబరు 30:—

భారతసంస్థానాల హిందూసభ మొదటి సమావేశం బెంగుళూరుకు 200 మైళ్లదూరంలోవున్న షిమోగాలో 1948 నవంబరు నెల 27, 28 తేదీలలో జరుగుతుంది. ఈసభను బి. డి. సావర్కరుగారు తెరుస్తారు. డా॥ బి. ఎస్. మూంజి, డా॥ పి. వరదరాజులు నాయుడుగార్లు మొదలైన ప్రధాననాయకులు చాలామందికూడా యీసభ నిమిత్తం షిమోగాకు వస్తారు. సంస్థానాల హిందూసభ నిబంధనలను యీసభలో సిద్ధపరుస్తారు అని యీసంఘంవారు ప్రకటించారు.

బారువాలో అన్నసత్రము

బారువా, అక్టోబరు 27:—

నేడు సాయంకాలం సోంపేట డిప్యూటీ తహశీలుదారు శ్రీ కె. సింహాద్రిరావు పంతులు బి. యె. వారి అధ్యక్షతన బారువా బాలికాపాఠశాలలో, బారువాలోను, దానికి అత్తియున్న పరిసర గ్రామములలోను మిక్కిలి ఆకలిచే బాధనొందుచున్న ప్రజల క్షుద్బాధ నివారణార్థ మొకటి జరుపబడెను. వర్తకులు, ఉద్యోగులు, మాలక్కదార్లు ప్రేమపూర్వకముగా రూ. 600/- లు కు మించిన విరాళములు లాగగిరి. దినం 1-కి 100 మంది నిరుపేదలకు 3 మాసములు అనగా డిశంబరు నెలఖరు వరకు అన్నము సంసిద్ధముటకు నిశ్చయించిరి. కార్యనిర్వాహక సభ్యులెన్నుకొనబడిరి. అన్నము పత్రముకూడా జరుగుచున్నది.

మిత్రసేనలు నేపిల్సు ప్రవేశం

(1-వ పేజి తరువాయి)

నేపిల్సునుండి మిత్రసేనలు ముందుకు పోవుచున్నవి

నేటిరాత్రి మిత్రసేనలు నేపిల్సు నగరమునుండి చాలామైళ్లు ముందుకుపోయెను. అక్కడక్కడ జర్మనులు కొందరు శెల్లాచెదరుగా ఉండి పోరాడుచున్నారు. కాని వారు నిర్మూలింపబడుచున్నారు. నేపిల్సు నగరమును ఆక్రమించుటలో బ్రిటిషు సైన్యమే ఎక్కువ కష్టనష్టముల భరించి ముందంజ వేసెను. జర్మనులు 17 టాంకులతో తీవ్రంగా ఎదిరించి పోరాడిరి. నేడుదయం 8 గంటల వరకు ఎదిరించిరి. కాని చివరకు తరిమివేయబడిరి.

నేపిల్సునగరంలో 9 లక్షలజనసంఖ్యకలదు. కాని, ఇచటి ప్రజలు చాలామంది కాల్చివేయబడిరి. నేడు వీధులలో రవాణారీ లేదు. మిగిలియున్న జనులు త్రాగుటకు నీళ్లులేక శిథిలమైన యిండ్లలో దాగియున్నారు. వ్యాధులు విపరీతంగా వ్యాపించుచున్నవి.

అటువంటి నగరంలో అమెరికను సైన్యం చేరినది.

జర్మనులను పర్వతకనుమలలో నుండి తరిమివేయుటకు బ్రిటిషు అమెరికను సైన్యములు వచ్చినతోడనే అదివరకే మైళ్లకొలది దూరంవరకు విస్తరించి పాంపేనగరం నుండి నేపిల్సుకు పోవుటకై సిద్ధంగా ఉన్న అమెరికను పంచమసైన్యం వెంటనే నేపిల్సులో చొరబడెను.

ఇటలీలో మ్యునిసిపలు అధికారులకు జర్మను తాఖీదు

లండను, అక్టోబరు 1:—

జర్మనుల ఆక్రమణలోనున్న ఇటలీలోని మ్యునిసిపలు ఉద్యోగులందరును తిరిగి పనిలోనికి పోవలెనని ఇటలీలోని జర్మను సేనాధిపతి ఉత్తరువు జారీచేసెనని జర్మను ఓవరు సీస్ వార్తాసంఘము నేడు ప్రకటించెను.

జి. రామచంద్రయ్యచెట్టి,

బుకు సెల్లరు, అకౌంటు బుక్కు మాన్యుఫ్యాక్చరరు, కడప

ప్రొద్దుటూరునందు

ది 4-10-1943 వ తేదీన

మా బ్రాంచీని తెరుచుచున్నామని తెలుపుటకు సంతసించుచున్నాము.



NOW AVAILABLE

FORD TRUCKS



FORD MOTOR COMPANY OF INDIA LIMITED
BOMBAY - CALCUTTA - MADRAS



ది ఖటావ్ మెకన్జి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్,
బొంబాయి 8

K. M. 18

Edited, Printed & Published by S. Sambhu Prasad,
at the Andhra Preatrika Pss, 7, Thambu Chetty Street, Madras.